## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:36 | శుక్రవారం అక్టోబర్ 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

### అంతర్జాతీయంగా నిలిచిన వెబ్‌సైట్లు..

## ఎందుకంటే..?




2లో

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని ప్రభుత్వ, వ్యాపార సంస్థలకు చెందిన వెబ్‌సైట్లు నిలిచిపోయాయి. కీలకమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ జారీ కావడంతో సైబర్ దాడుల నుంచి తమ వ్యవస్థలను రక్షించుకునేందుకు ఆయా దేశాలు తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే..?

### ఇన్‌స్టాలోకి సోనియా గాంధీ..

## తొలి పోస్టు ఇదే



2లో

- ఇన్‌స్టాగ్రామ్‌లో తొలి పోస్టు చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు.
- తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఫస్ట్‌లుక్ షేర్.
- ప్రేమ, కర్తవ్యం, నష్టం వంటి ఉద్వేగాల సమాహారంగా పుస్తకం.

## విదేశాల్లో ఉన్నారుగా..

### నా మాటలు వినిపించవులే:

## రాహుల్‌పై అమిత్ షా సెటైర్

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీలో నిరసనలు జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. మరో 30 ఏళ్లపాటు ఆయన పార్టీ అధికారానికి దూరంగా ఉంటుందని జోస్యం చెప్పారు.



2లో

# పండుగ సాయన్న పోరాటం

# ఎందరికో ఆదర్శం

**పేదలకు భూములు పంచిన పండుగ సాయన్న పోరాటం చిరస్మరణీయం.**



- సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తాం.
- ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాల ఏర్పాటు.
- ముదిరాజ్‌లకు సంపూర్ణ న్యాయం చేస్తాం.. రాజకీయ అవకాశాలు కల్పిస్తాం.
- ఏడాదిలోనే కులగణన పూర్తి.. బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యం.
- రాష్ట్రంలో 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ.

2లో

## చంద్రబాబు నివాసానికి పవన్..

## తాజా పరిణామాలపై చర్చ



2లో

## ఫేక్ వాట్సప్ ఛానల్..

### వార్నింగ్ ఇచ్చిన పవన్ కార్యాలయం



2లో

### బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్



2లో

### మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత



2లో

### ప్రకృతితో మమేకం కాకపోతే..



హైదరాబాద్: భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రకృతితో మమేకమై జీవనం సాగించకపోతే.. విపత్తులు తప్పవని హితవు పలికారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతృత్వంలో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా పలు పార్టీల నేతలు హాజరయ్యారు.

2లో

## నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత -- మంత్రి తుమ్మల



2లో

నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత కల్పించగలమని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోకుండా వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు సాధించడం సాధ్యం కాదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నేల సారాన్ని పరిరక్షించడం, పంట భూములను సంరక్షించడం, ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు.

- రసాయన ఎరువులు, పురుగుమందులను శాస్త్రీయ పద్ధతుల్లోనే వినియోగించాలి
- వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలి
- సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించా
- పంట వ్యర్థాలను కాల్చకుండా మల్చింగ్‌కు వినియోగించాలి.. నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

# సంపాదకీయం

## ఎల్‌నినోతోనైనా కళ్లు తెరుద్దాం!



ఈ ఏడాది దేశంలో ఖరీఫ్ వర్షపాతం 13శాతం తగ్గిందని అంచనా. తెలుగు రాష్ట్రాలు, ఇంకా కొన్ని చోట్ల ఇది 18--నుంచి 25శాతం ఉండొచ్చు. ఉత్తర కర్ణాటక వంటి వర్షాభావ, మెట్టప్రాంతాలు ఇంకా ఇబ్బందుల్ని ఎదుర్కోవచ్చు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో వరి ఎండిపోయే అవకాశం ఉంది. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో వల్ల 30 లక్షల టన్నులు తగ్గుతాయని అంటున్నారు. అంటే 1 శాతమే కాబట్టి ఆహారపరంగా భయపడనక్కర్లేదు.

మన దేశంలో సాగునీటి ప్రాజెక్టుల పట్ల శ్రద్ధ వల్ల సుమారు 60 శాతం పంట భూములకు నికర నీటి వసతి అందుబాటులోకొచ్చింది. రెండు పంటలైతే 73 నుంచి 75 శాతం ఉన్నట్లు. కానీ నీరు అందుబాటు, ఎప్పుడో కరవు కాలంలో ప్రవేశపెట్టిన ఎంఎస్‌పీ పద్ధతిని ఇంకా కొనసాగించటం, ఉచిత విద్యుత్ వల్ల.. డిమాండ్ తగ్గుతున్న వరి పండించే ఆనవాయితీ నుంచి ఇంకా మనం బయటపడలేదు. తెలంగాణలో చిన్న నీటి, ఎత్తిపోతల పథకాల బదులు భారీ, అసంబద్ధ ప్రాజెక్టుల్ని కట్టటం తీవ్ర అభ్యంతరకరమైనా.. రుతుపవనాలపై ఆధారపడ్డ దేశంగా నీటి రిజర్వాయర్లు, బ్యారేజీలు అవసరం. ప్రస్తుతం తెలంగాణలో 62 శాతం నికర నీటి వసతి పొలాలకు ఉంది. కానీ ప్రజలు అన్నం తగ్గించి, గుడ్లు, మాంసం, చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు వంటివి ఎక్కువ ఉపయోగిస్తున్నా.. నీటి వనరులున్నాయి గదా అని వరి ఎక్కువగా పండిస్తున్నాం. డిమాండ్ లేని వరి సాగు వద్దన్న వారిని తిట్టిపోస్తున్నాం. దీనివల్ల రాష్ట్రం ఏర్పడినప్పుడు 44 లక్షల టన్నులున్న వరి ఉత్పత్తి.. గత ఏడాది 1 కోటీ 75 లక్షలకి చేరింది. 400శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండేళ్ల క్రితం వరి దిగుబడి 72 లక్షల టన్నులుంటే, ఇప్పుడు 81 లక్షల టన్నులకి పెరిగింది. అంటే 10 శాతం దాకా. ఏపీలో నికర నీటి వసతి ఎక్కువనుకుంటాంగానీ.. రాజస్థాన్‌తో సమానంగా 52 శాతం మాత్రమే. అయితే డిమాండ్ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఉద్యానవన పంటల దిగుబడి తెలంగాణలో తగ్గగా, ఏపీలో భారీగా పెరిగింది. ఏపీలో 1.4 కోట్ల టన్నుల నుంచి 2.8 కోట్ల టన్నులకు, యూపీలో గత పదేళ్లలో 3.3 కోట్ల టన్నుల నుంచి 5.3 కోట్ల టన్నులకు, మహారాష్ట్రలో 1.8 కోట్ల టన్నుల నుంచి 3.3 కోట్ల టన్నులకు ఉద్యాన దిగుబడి పెరిగింది. తెలంగాణలో 83 లక్షల టన్నుల నుంచి 30 లక్షలకు తగ్గింది.

వ్యవసాయంలోని మరో అంశం విద్యుత్తు. భూగర్భ జలాలు ఎండిపోవటం వల్ల తెలంగాణలోని 30 లక్షల బోర్లతో ఉచిత విద్యుత్ వినియోగం పెరగటం తప్ప నీరు రావటం లేదు. దీంతోపాటు, ఇళ్లలోనూ ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరగటంతో.. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గత సంవత్సరం అక్టోబర్‌లో 15,000 మెగావాట్లుండగా, ఈ ఏడాది 20,000 మెగావాట్లకి పెరిగింది. ఇందులో 25 నుంచి 27 శాతం రైతుల ఉచిత విద్యుత్ ఖాతాలోకి పోతోంది. మీటర్లు బిగించకపోవటం వల్ల రైతుల పేరుతో ఇతరులు దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. విద్యుత్‌కు యూనిట్ రూ.15 ఇస్తానన్నా మార్కెట్‌లో దొరకటం లేదని ముఖ్యమంత్రి వాపోతున్నారు. మనం కూడా పౌరులుగా ఇళ్లలో విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవటం వంటి మార్గాల్లో సహకరించాలి.

సూపర్ ఎల్‌నినో ప్రభావిత ఇంకో అంశం తాగునీరు. హైదరాబాద్‌నే తీసుకుందాం. లండన్, టోక్యో వంటి మహానగరాల కంటే ఎక్కువ నీటి సరఫరా జరుగుతోంది. హైదరాబాద్‌కి రోజుకి 260 కోట్ల లీటర్లు. అంటే, తలసరి 210 లీటర్లు. మన అవసరం 135 లీటర్లు. అయినా మంచినీటికి కటకట. లండన్‌లో 135 లీటర్లు, బెర్లిన్‌లో 110, టోక్యోలో 170, డాలస్‌లో 204 లీటర్లు మాత్రమే తలసరి సరఫరా చేస్తున్నారు. ఈ నగరాలన్నిటిలోనూ 24 గంటలూ తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్‌లో 210 లీటర్లు ఇస్తున్నా, రెండురోజులకోసారి కొద్ది గంటలు వస్తే అదృష్టమనుకునే ప్రాంతాలు చాలా ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న ప్రాంతంలో కూడా మంచినీటికి కటకట. ఇందుకు కారణం, 'మనం మంచినీరు తెస్తున్నాం, పంపిణీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశాం. సంపన్నులకీ ఉచితంగా మంచినీరు ఇస్తున్నాం'. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉచితంగా తాగునీరు ఎవరిమ్మన్నారు? మన సొంత సొమ్మయితే అలా ఖర్చు చేస్తామా? ఇది కాక 50శాతం మూసీలో కలిసిపోతోంది. మంచినీరు, మురుగునీరు కలసి ప్రవహిస్తున్నాయి. హైదరాబాద్‌కి అదనంగా 50 మిలియన్ గ్యాలన్లు మంచినీరు తెస్తామని ప్రభుత్వం చెబుతోంది. కానీ అంతకంటే ముఖ్యం తాగునీటి పంపిణీ వ్యవస్థను బాగుచేసి 24 గంటలూ మంచినీరు అందించటం. పైప్‌లలో తాగునీరు నిరంతరం ప్రవహిస్తుంటే, మురుగునీరు కలిసే అవకాశాలు తక్కువ.

పొరుగున ఉన్న చెన్నైకి హైదరాబాద్‌లా గోదావరి, కృష్ణా వంటి పెద్ద నదుల ద్వారా తాగునీటి అవకాశం లేదు. కొన్నేళ్ల క్రితం రైళ్లలో తాగునీరు తెప్పించుకున్నారు. కానీ నీటి నిల్వ, పంపిణీని సమర్థంగా బాగుచేసుకోవటంతో ఇప్పుడు మండు వేసవిలోనూ మంచినీటి కొరత లేదు. హైదరాబాద్ నగరం కోసం కృష్ణా, గోదావరి నదుల నుంచి రోజూ 260 కోట్ల లీటర్ల నీటిని తోడి తెస్తున్నాం. అయినా నీటి పంపిణీ లోపం వల్ల నీళ్ళ కొరత మనల్ని ఇబ్బంది పెడుతోంది. బెంగళూరు జనాభా హైదరాబాద్ కంటే ఎక్కువ. అయినా ఆ నగరంలో 160 కోట్ల లీటర్ల సరఫరాతో మన కంటే బాగా నీటిని పంపిణీ చేస్తున్నారు. రోజూ 120 కోట్ల లీటర్ల నీటిని చెన్నైలో సరఫరా చేస్తున్నారు. అయినా సంక్షోభం, కొరత లేకుండా నీటిని సరిగ్గా పంపిణీ చెయ్యగలుగుతున్నారు. హైదరాబాద్ నీటి సమస్య ప్రధానంగా పంపిణీ వ్యవస్థ శిథిలమైపోవటం వల్ల ఉత్పన్నమయింది.

ప్రస్తుత వర్షాభావం రీత్యా రైతులు ఆందోళన చెందకుండా రెండో పంటగా అపరాలు, నూనె గింజలకి లేదా క్రాప్ హాలిడేకి నచ్చచెప్పటం, లాభాలొచ్చేలా మార్కెటింగ్ వ్యవస్థలో తగిన ఏర్పాట్లు, భరోసానిచ్చే ప్రత్యామ్నాయాలు చూపుతూ వరి పంట సాగుని తగ్గించటం, ఉద్యానవన, తృణధాన్యాలు వంటి ప్రజారోగ్యానికి మేలుచేసే, డిమాండున్న పంటలకు ప్రోత్సాహకాలు, పెట్టుబడి వ్యయానికి తగిన రుణసదుపాయాలు, ఉచిత విద్యుత్‌కు మీటర్లు బిగించి బాధ్యత కోసం కొద్దిపాటి రుసుము వసూలు చేయటం వ్యవసాయంలో యుద్ధప్రాతిపదికన చేయాల్సిన పనులు. అధిక వర్షపాతాన్ని ఒడిసిపట్టేలా హేతుబద్ధ ప్రాజెక్టుల్ని పెంచాలి. చెరువులు, ఇతర సంప్రదాయ నీటి వసతుల్ని కాపాడుకోవాలి. పప్పు దినుసులు, పామాయిల్, ఇతర వంటనూనెలపై దిగుమతి సుంకం నిలకడగా కొనసాగించి, ఆ డబ్బు రైతులకే అందించి ఏపీ, తెలంగాణల్లో పెరుగుతున్న సాగును ఇంకా ప్రోత్సహించాలి. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా మలేసియా, ఇండోనేసియా నుంచి 20 నుంచి 30 బిలియన్ డాలర్లను ఖర్చుపెట్టి వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం.

తెలంగాణకు నీటి సరఫరా చేసే కృష్ణాలో ఈ సీజన్‌లో 72 శాతం లోటు, గోదావరిలో 42శాతం లోటు ఏర్పడింది. 460 టీఎంసీల అవసరం ఉండగా, కేవలం 209 టీఎంసీలు ఉన్నాయి. తాగునీరు తొలి ప్రాధాన్యం కాబట్టి ఈ ప్రత్యేక పరిస్థితుల్లో రైతులు కూడా సహకరించాలి. యూరియా బస్తా ఖరీదు రూ.4,600 అయినా రైతులకు ప్రభుత్వం కేవలం రూ.266కి ఇస్తోంది. కాబట్టి, ప్రతిదానికీ ప్రభుత్వాన్ని విమర్శించటం తగదు. హోర్ముజ్ జలసంధి మూతపడినా, ఎల్‌నినో వచ్చినా విద్యుత్, వంటగ్యాస్ వినియోగానికి భారీ ఆర్థికభారం పడకుండా 'పునరుత్పాదక సౌర ఇంధనం, రైతులకు ఆదాయాన్నిచ్చే కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇంధన పంటల సాగు' వంటి మార్గాలకు వేగంగా మళ్లాలి. సూపర్ ఎల్‌నినోపై పార్టీలకతీతంగా స్పందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తి రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం. ప్రభుత్వాలు, పార్టీలతోపాటు పౌర సమాజం కూడా ఇందుకు పూర్తిగా కలసిరావాలి. ఇప్పుడు సమస్యను పరిష్కరించుకోవటంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఇక ముందు సాగు, తాగు, విద్యుత్ రంగాలలో సమస్యలు లేకుండా, రైతులకు, వినియోగదారులకు, పెట్టుబడులకు, యువత ఉపాధికి దోహదం చేసేలా శాశ్వత, పర్యావరణహిత ఏర్పాట్లకి ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందాం.

## పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచారు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భూస్వాములు, జమిందార్లపై పోరాటం చేసిన వ్యక్తి పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తన పోరాటం ద్వారా ఎందరికో ఆయన ఆదర్శంగా నిలిచారని చెప్పారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. దొరలు ఆక్రమించిన భూములను సాయన్న తన పోరాటంతో పేదలకు పంచిపెట్టారని కొనియాడారు. చరిత్ర పుటల్లో ఆయనకూ ఓ పేజీ ఉండాలన్నారు. ఆయన పోరాటాన్ని ఇప్పటికీ జానపదాలుగా పాడుకుంటారని సీఎం వివరించారు.

"ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలు నిర్మిస్తాం. సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకుంటున్నాం. అందెశ్రీ, గద్దర్‌కు అండగా నిలిచాం. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజ్‌లదే. గతంలో నాకు వారు చేసిన సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటా. వారికి సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నా. మా ప్రభుత్వం వచ్చాక ముదిరాజ్ బిడ్డలకు అనేక అవకాశాలు కల్పించాం. నేను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మంత్రి వాకిటి శ్రీహరికి రాజకీయంగా అవకాశం కల్పించా. మిగతా ముదిరాజ్ నేతలకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి.

జనగణనలో కులగణన చేసి వందేళ్లలో ఎవరూ చేయని పనిని మా ప్రభుత్వం పూర్తిచేసింది. ఏడాదిలోనే కులగణన పూర్తిచేసి దేశానికే ఆదర్శంగా నిలిచాం. బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్‌లు కోరుతున్నారు. బీసీ సామాజికవర్గాలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వం లక్ష్యం. ఎందరు ప్రధానులు మారినా ఎస్సీ కులాల వర్గీకరణ జరగలేదు. దాన్ని కూడా చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచాం. గత ప్రభుత్వాలు ఇచ్చిన సంక్షేమ పథకాలను రెండింతలు పెంచి ఇస్తున్నాం. రాష్ట్రంలో 3.48కోట్ల మంది పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. ఎల్‌నినో కారణంగా ఇవాళ మార్కెట్‌లో సన్నబియ్యం రేట్లు పెరిగాయి. అనేక మంది పేదలు రేషన్ సన్నబియ్యం తింటున్నారు. ఎన్నికల్లో అండగా ఉండండి.. మీకు ఏం కావాలో నేను చూసుకుంటా" అని సీఎం రేవంత్ అన్నారు.

## చంద్రబాబు నివాసానికి పవన్.. తాజా పరిణామాలపై చర్చ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నివాసానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెళ్లారు. మున్సిపల్ ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాలు, తాజా పరిణామాలపై సీఎంతో పవన్ చర్చించారు. దీంతో పాటు స్థానిక ఎన్నికల్లో రెబల్స్ వ్యవహారంపైనా సమాలోచనలు జరిపినట్లు సమాచారం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా వీరిద్దరూ చర్చించినట్లు తెలిసింది. సీఎం నివాసానికి పవన్ ఎలాంటి సెక్యూరిటీ, కాన్వాయ్ లేకుండా ఒంటిరిగా వచ్చారు. కొద్దిసేపు చంద్రబాబుతో చర్చించిన అనంతరం ఆయన తిరిగి వెళ్లిపోయారు.

## బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె విజయలక్ష్మి దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఏటా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకొస్తున్నారు. సోదరభావం, సామాజిక సమైక్యతకు నిదర్శనంగా ఈ కార్యక్రమం నిలుస్తోంది. దీనికి వివిధ పార్టీల నేతలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. వివిధ రంగాల్లోని ప్రతిభావంతులు, కళాకారులను బండారు దత్తాత్రేయ, విజయలక్ష్మి సన్మానించనున్నారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలతో ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వనున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు విద్యార్థినులను ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంలోని ఆరిలోవ హెల్త్‌సిటీ బీఆర్‌టీఎస్ మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి.

అదే సమయంలో బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా పాయకరావుపేట వెళ్తున్న మంత్రి అనిత రోడ్డు ప్రమాదాన్ని గమనించి అక్కడికి వెళ్లారు. తీవ్ర గాయాలతో ఉన్న విద్యార్థినులకు తక్షణ సాయం అందించి ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు. గతంలోనూ పలు ప్రమాదాల సమయంలో బాధితులకు అనిత సాయమందించారు.

## ప్రకృతితో మమేకం కాకపోతే.. విపత్తులు తప్పవు: వెంకయ్య నాయుడు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు సహా పలువురు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ సహా పలు పార్టీల నేతలు సైతం తరలివచ్చారు. మనుషుల మధ్య ఐక్యతను పెంపొందించే కార్యక్రమమే అలయ్ బలయ్ అని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు చెప్పారు. సెక్యులర్ దేశంలో ఏ మతాన్నీ, ఏ పండగనూ తక్కువ చేసి చూడొద్దని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వికసిత్ భారత్ మనందరి లక్ష్యం కావాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అలయ్ బలయ్ అనేది కులమతాలు, రాజకీయాలు, ప్రాంతాలకు అతీతమైన వేదికని దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి పేర్కొన్నారు.

## ఫేక్ వాట్సప్ ఛానల్.. వార్నింగ్ ఇచ్చిన పవన్ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ వాట్సప్ ఛానల్ నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎంవో కార్యాలయం వెల్లడించింది. 'డిప్యూటీ సీఎంవో, ఆంధ్రప్రదేశ్' పేరుతో కొనసాగుతున్న ఆ ఛానల్‌కు తమ కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది.

వాట్సప్ హ్యాక్ చేస్తున్నారు.. దోచేస్తున్నారు!

కార్యాలయం గుర్తింపును దుర్వినియోగం చేస్తూ ఈ నకిలీ ఛానల్ ద్వారా తప్పుడు సమాచారాన్ని, సంబంధం లేని కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు పేర్కొంది. ప్రభుత్వం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేసింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నకిలీ వాట్సప్ ఛానల్‌ను నమ్మొద్దని, అందులోని సమాచారాన్ని అనుసరించవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు సూచించింది. ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.

## విదేశాల్లో ఉన్నారుగా.. నా మాటలు వినిపించవులే: రాహుల్‌పై అమిత్ షా సెటైర్

మొదటిపేజీ తరువాయి

"మీరు విదేశాల్లో ఉండటంతో నా మాటలు వినలేరని నాకు తెలుసు. మీరు ఎందుకు విదేశాలకు వెళ్తారో చెప్పరు. సరేలే.. అది మీ వ్యక్తిగతం. కానీ ఒకసారి దిల్లీకి తిరిగివచ్చిన తర్వాత నా మాటలు వినండి. మరో 30 ఏళ్ల వరకు మీరు అధికారంలోకి రారు" అని అమిత్ షా వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

ఇన్‌స్టాలోకి సోనియా గాంధీ.. తొలి పోస్టు ఇదే

అలాగే, దేశ రాజధానిలో నిరసనల గురించి అమిత్ షా స్పందించారు. నిరసనలు, ప్రదర్శనల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, రాజకీయ నాయకులు ప్రజాసంక్షేమంపై దృష్టిపెట్టాలని సూచించారు. " గుంపులుగా రావడం, రాజకీయ గారడీ వల్ల ప్రజాతీర్పును ధిక్కరించడం సాధ్యం కాదు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలి. మీరు ఎన్నికైన చోటల్లా సంక్షేమ పథకాలు అమలు చేయండి. లేదంటే మిగిలిన ప్రాంతాల్లో ఆనవాళ్లు లేకుండా తుడిచిపెట్టుకుపోతారు" అని విపక్ష పార్టీలకు సూచించారు.

"రాహుల్‌జీ.. మీరు చొరబాటుదార్ల ఓట్లను కాపాడాలని అనుకుంటున్నారు కాబట్టే ప్రతిసారి 'ఓటు చోరీ' గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు భాజపాపై ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్నాయి. కానీ, ఆ పార్టీలు మాత్రం పలు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉన్నాయి. భాజపా 30 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని నేను చెప్పగానే.. వెంటనే ఓటు చోరీ అంటూ ఆరోపిస్తారు. అమిత్‌షాకు ఎన్నికల ఫలితాలు ముందుగానే ఎలా తెలుస్తాయని అడుగుతుంటారు. అమిత్ షా ఇక్కడే పుట్టారు. ఈ దేశంలోనే నివసిస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం నాకు లేదు. నేను ఈ ప్రజల మధ్యే నివసిస్తున్నాను" అంటూ విపక్షాల నిరసనలకు అమిత్ షా కౌంటర్ ఇచ్చారు.

## ఇన్‌స్టాలోకి సోనియా గాంధీ.. తొలి పోస్టు ఇదే

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడుగుపెట్టారు. గురువారం ఈ సోషల్‌మీడియా వేదికపైకి వచ్చిన ఆమె.. తొలి పోస్టు పెట్టారు. ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో దానికి సంబంధించిన కొన్ని దృశ్యాలను షేర్ చేశారు .

"అందరికీ నమస్కారం. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఫస్ట్‌లుక్‌ను మీతో షేర్ చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉంది. ఈ కథ ప్రేమ, కర్తవ్యం, నష్టం వంటి ఎన్నో ఉద్వేగాలను తెలియజేస్తోంది" అంటూ తన కుమార్తె ప్రియాంకాగాంధీ, పబ్లిషర్లతో ఉన్న వీడియోను పంచుకున్నారు. నవంబర్ 10న ఈ పుస్తకం ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది.

## అంతర్జాతీయంగా నిలిచిన వెబ్‌సైట్లు.. ఎందుకంటే..?

మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లోని ప్రభుత్వ, వ్యాపార సంస్థలకు చెందిన వెబ్‌సైట్లు నిలిచిపోయాయి. కీలకమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ జారీ కావడంతో సైబర్ దాడుల నుంచి తమ వ్యవస్థలను రక్షించుకునేందుకు ఆయా దేశాలు తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే..?

ప్రపంచవ్యాప్తంగా వెబ్‌సైట్లు, వెబ్ అప్లికేషన్లను తయారుచేయడానికి ఉపయోగించే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ పీహెచ్‌పీ కి సంబంధించి ఆగస్టులో అత్యంత తీవ్రమైన భద్రతా లోపాలు బయటపడ్డాయి. అంతర్జాతీయంగా 70 శాతానికిపైగా వెబ్‌సైట్లు పీహెచ్‌పీని వాడుతుంటాయి. కృత్రిమమేధ మోడళ్ల సహాయంతో సైబర్ సెక్యూరిటీ నిపుణులు వాటిని గుర్తించారు. వాటిని పీహెచ్‌పీ2షెల్ అని పిలుస్తున్నారు. కాలం చెల్లిన పీహెచ్‌పీ వెర్షన్లను రన్ చేస్తున్న సర్వర్లపై హ్యాకర్లు దాడి చేసే ప్రమాదం ఉంది. ఎలాంటి పాస్‌వర్డ్‌లు లేకుండా నేరుగా సర్వర్‌లోకి ప్రవేశించి.. తమకు నచ్చిన కోడ్‌ను రన్ చేసి, నియంత్రిస్తారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఈ వ్యవహారంపై పీహెచ్‌పీ ఫౌండేషన్ సంస్థ స్పందించింది. ఈ లోపాలు సాఫ్ట్‌వేర్ చరిత్రలోనే అత్యంత తీవ్రమైనవిగా పేర్కొంది. వెంటనే ఆయా వెబ్‌సైట్‌లను అప్‌డేట్ చేసుకోవాలని బుధవారం హెచ్చరించింది. మున్ముందు ఏఐ వల్ల ఇలాంటి లోపాలు బయటపడే అవకాశాలు ఎక్కువ అని.. ఈ అంశంపై టెక్ కంపెనీలన్నీ కలిసి పనిచేయాలని సూచించింది.

పీహెచ్‌పీ జారీ చేసిన హెచ్చరికలతో అమెరికా, జపాన్‌తో పాటు ఐరోపా, ఆసియాకు చెందిన పలు దేశాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే వెబ్‌సైట్లను అప్‌డేట్ చేయాలని, లేదంటే తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికాకు చెందిన ఎన్ఎస్ఏ (నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ) హెచ్చరించింది. జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, జపాన్ సహా పలు దేశాల నాయకుల నుంచి ఇలాంటి హెచ్చరికలు జారీ అయ్యాయి.

## నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు

### ఆహార భద్రత -- మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

రైతుల సంక్షేమంతో పాటు భవిష్యత్ వ్యవసాయాన్ని దృష్టిలో పెట్టుకొని భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల పరిరక్షణ, భూసార పరీక్షలు, నీటి పొదుపు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పంట వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై రైతులకు కీలక సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించాలంటే వ్యవసాయ పద్ధతుల్లో శాస్త్రీయ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, ఋతుపవనాల తగ్గుదల, భూతాపం పెరుగుదల, వర్షపాతం అసమానతలు, వర్షాలు సకాలంలో కురవకపోవడం వంటి పరిస్థితులు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగించకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల్లోనే ఉపయోగించాలని మంత్రి స్పష్టం చేశారు. అధిక మోతాదుల్లో రసాయనాల వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు పడే ప్రమాదం ఉందని తెలిపారు. పంటల్లో రసాయనాల అవశేషాలు పెరిగితే ఆహార నాణ్యత, భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటిస్తూ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ విధానాలను అనుసరించాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా తన వ్యవసాయ భూమికి భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోరారు. నేలలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకొని, ఏ పంటకు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో అవసరమో నిర్ధారించుకున్న తర్వాతే వాటిని వినియోగించాలని సూచించారు. దీనివల్ల అనవసరమైన ఎరువుల ఖర్చును తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామం, ప్రతి రైతు భూమికి సంబంధించిన భూసార పరీక్షల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేసి, రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు.

# ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22, 2026:**
ఆయుష్ శాఖ పరిధిలో పొరుగు సేవల పద్ధతిన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 4 మెడికల్ ఆఫీసర్, 1 ఫార్మసిస్ట్, 1 సైకోసోషల్ కౌన్సిలర్ (సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు), 1 యోగ ప్రొఫెషనల్, 3 మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతిలో సంబంధిత విద్యార్హతతో పాటు తప్పనిసరి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, ఫార్మసిస్ట్ పోస్టుకు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా-డి అర్హతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలని, సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు గుర్తింపు



పొందిన విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, యోగ ప్రొఫెషనల్ పోస్టుకు సంబంధిత విభాగంలో నిర్దేశిత విద్యార్హతతో పాటు నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా అర్హత ఉండాలని, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సైకిల్ / మోటార్ సైకిల్ నడపగలగాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం వర్తించే సందర్భంలో, ఇతర అవసరమైన పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అర్హత పరీక్షలో మార్కులు, వెయిటేజీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని, మెరిట్ లిస్ట్ https://www.mancherial.telangana.gov.in వెబ్ సైట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 28వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు అధికారిక నోటిఫికేషన్‌లోని పూర్తి నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్లు, ఎంపిక విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

# యువతను రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేయడం సరికాదు

**• మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ హితువు**

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 22:
(కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ధర్మసాగర్ పల్లె గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు మహిషాసురుని రూపంలో ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రి వర్యుల ఫోటోలు పెట్టి దహనం చేసి, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన యువకులను ప్రోత్సహించే విధంగా మాట్లాడిన సతీష్ కుమార్ వెంటనే క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఈ మేరకు ఆయన కార్యకర్తలతో కలిసి ఈ విధంగా డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్, సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ కరివేద చంద్రారెడ్డి,మంద ధర్మయ్య, దొమ్మాట జగన్ రెడ్డి



తదితరులతో కలసి కలిసి మాట్లాడుతూ, ఇక్కడ జరిగిన వాస్తవాలను తెలుసుకోకుండా సతీష్ కుమార్ మాట్లాడటం ఇటురంగా ఉందన్నారు. సంఘటనలో ప్రమేయం ఉన్నవారి పై మాత్రమే ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి ఎవ్వరో నియోజకవర్గ ప్రజలు మొన్నటి శాసనసభ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకులు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. తమ పార్టీలో కూడా యూత్ కాంగ్రెస్, ఎస్ యు ఐ విభాగం ఉందని, రెచ్చగొట్టే విధంగా ప్రేరేపించే స్వభావం తమకు లేదని అన్నారు . హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి నీ చూసి తట్టుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. సతీష్ బాబు గతంలో పెంచే పెల్లి గ్రామంలో ఇద్దరి పై అక్రమ కేసులు బనాయించి రాక్షస ఆనందం పొద్దున సంఘటనలు వారు గుర్తు చేశారు.మీరు మా నాయకుని గురించి మాట్లాడటం మీ అవివేకం.ఇక్కడ జరిగిన వాస్తవాలు తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడిన వాక్యాలను రేపటిలోగా వెనక్కు తీసుకొని యువతకు క్షమాపణ లు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్,వేల్పుల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు చింతకింది శంకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివారెడ్డి, ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షుడు సనత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల మహేందర్, గుండారెడ్డి పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు జప రాజిరెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మంద వంశీ తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22, 2026:**
భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ సంతోష్ కుమార్‌తో కలిసి ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పరిశీలన, రీ-సర్వే ప్రక్రియ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పనుల పురోగతిపై సమీక్షించారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.హాజీపూర్ మండల పరిధిలోని వేంపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి భూ భారతి, రీ-సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులను



క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని గుడిపేట గ్రామ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన వ్యవసాయ మార్కెటింగ్, పత్తి మార్కెటింగ్, మద్దతు ధరలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, పత్తి విక్రయాలు, మద్దతు ధరలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర మంత్రి పలు సూచనలు చేశారు. రైతులకు ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ సంబంధిత సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు.అనంతరం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం,



రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని శాస్త్రీయ పద్ధతులలో నియంత్రిస్తూ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించేలా ప్రోత్సహించాలని సూచించారు. సాగు ఖర్చులను తగ్గించి, రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా కృషి చేయవచ్చని తెలిపారు. పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం, భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల అమలుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**•ముదిరాజ్ సంఘం.బీసీ సంఘాల ఆధ్వర్యంలో**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**
కల్వకుర్తి తాలూకా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న జయంతి తేదీ 22/10/2026 అలాగే 10/12/2026 వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి కల్వకుర్తి తాలుక ముదిరాజ్ సంఘం.బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడు. బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు



రాజేందర్ డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ మరియు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొడుగు బాల్ చందర్ ముదిరాజ్.ముదిరాజ్ సంగం తాలూకా నాయకులు నాయకులు పుట్ట శేఖర్.ఎముక జంగయ్య.కొల్లూరు శ్రీధర్.అనంత శేఖర్.పుస్తకాల రాహుల్.పుట్ట వెంకటయ్య.కుంభం భీమయ్య.గుడి శ్రీనివాసులు.కుంభం సురేష్.వనం వీరస్వామి.కృష్ణ గౌడ్.తాళ్ల పండు గౌడు.ఎండి రుక్మాదిన్.యంగంపల్లి రామస్వామి.గాదముని



సురేందర్ గౌడ్.శేఖర్ ముదిరాజ్.యాదయ్య ముదిరాజ్.జిల్లెల్ల జంగయ్య ముదిరాజ్.రాము ముదిరాజ్.మొగులాన్ ముదిరాజ్.తల సురేష్ గౌడ్.భాస్కర్ గౌడ్.బచ్చులకూర శ్రీశైలం.టైలర్ సురేష్ గౌడ్.పీట్ల చెన్నయ్య.శ్రీకాంత్ ముదిరాజ్.వెంకటేష్ ముదిరాజ్.శ్రీకాంత్ ముదిరాజ్.కుమ్మ గోని పాండు గౌడ్.గారెల సత్యం ముదిరాజ్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 22:
(కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న ముదిరాజ్ 174 వ జయంతి సందర్భం గా అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. శెట్టి సుధాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతినీ అధికారికంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా జీవనమే జీవితంగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరుపేద వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు, మహిళల ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు చేసిన ధైర్య శీలి,బహుజన బిడ్డ అని కీర్తించారు.ప్రజల గుండెల్లో తెలంగాణ రాబిన్ హుడ్ గా నిలిచిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ నిలిచిపోయారన్నారు.గత ప్రభుత్వం పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి,వర్ధంతినీ అధికారికంగా నిర్వహించకపోవడమే కాకుండా వారి జీవిత చరిత్రను



వక్రీకరించారన్నారు.బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటం చేసిన మహనీయులను ఈ ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారి ఆశయాలకు అనుగుణంగానే పని చేస్తుందని అనడానికి ఈ మహనీయుని జయంతిని అధికారికంగా నిరహించడం ద్వారా మనం తెలుసుకోవచ్చు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పండుగ సాయన్న ముదిరాజ్ గారి జయంతినీ మొదటిసారిగా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు గాను ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ముదిరాజ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మరి రానున్న రోజుల్లో కూడా మా కాంగ్రెస్ పార్టీని బలపరచి ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లు,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్ యు ఐనాయకులు మరియు ముదిరాజ్ సభ్యులు,నాయకులు, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న,





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22, 2026:**
పెత్తందారులు, భూస్వాములు, జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలిపారు. తెలంగాణ ప్రజావీరుడుగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి కృషి చేశారని, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, సేవాభావం, పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ గణపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22, 2026:**
భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళన, సర్వే ప్రక్రియ అమలు, సర్వే పనులలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూ రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తాండూర్ మండల పరిధిలో చేపట్టిన భూ రీ-సర్వే పనుల పురోగతి, భూభారతి పథకం క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా



పరిష్కరించాలని తెలిపారు. రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు, ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ఎంపిటిసి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ

**మొగల్తూరు అక్టోబర్ 22 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు గురువారం సాయంత్రం నాటికి 67 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులు చేసుకున్నట్లు మొగల్తూరు మండలం ఎన్నికల అధికారి జి స్వాతి అన్నారు. వానిలో బుధ, గురువారం రెండు రోజుల నాటికి మొత్తం 67 మంది దరఖాస్తు చేసుకోగా వానిలో తెలుగుదేశం పార్టీ నుండి 18 మంది జనసేన పార్టీ నుండి 19 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 28 మంది అభ్యర్థులు, ఇండిపెండెంట్ 02 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులు చేసుకున్న వారిలో ఉన్నారని ఆమె తెలిపారు. శుక్రవారం కూడా ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ వేసుకునే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండలం రిటర్నింగ్ అసిస్టెంట్ ఎన్నికల అధికారులు సిహెచ్





త్రిశూలపాణి, అబ్దుల్ ఫరూక్, మరియు ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ ఎన్ఎస్వెచ్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు నవీన్ కిరణ్, నూకల వెంకట సూర్యనారాయణ, పి ఆర్ ఏ ఈ అరటి కట్ల వెంకటేశ్వరరావు, మరియు గ్రామ సచివాలయ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. నామినేషన్లు వేసే ఎంపీడీవో కార్యాలయ పరిధిలో నరసాపురం సిఐ జి నాగరాజు పర్యవేక్షణలో మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి వాసు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఎంపీటీసీ పోటీ చేసే అభ్యర్థులతో పాటు మరో ఇద్దరు వ్యక్తులను మాత్రమే కార్యాలయంలో పలికి పోలీసులు అనుమతించారు. ఉదయం మందకోడిగా ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నాం రెండు గంటల దాటిన అనంతరం నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కార్యాలయ ప్రాంగణమంతా అభ్యర్థులు అనుచరులతో కిటకిటలాడింది.

# తర్నికల్ గ్రామంలో ఘనంగా ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు యువకుల ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొరల దోపిడీకి, పెత్తందారుల అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆ పోరాట యోధునికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన ప్రజల కన్నీళ్లు తుడుస్తూ, ఆకలితో అలమటించే పేదలకు అండగా నిలిచి, ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి ఘనంగా జరుపుకొని భారీ ఎత్తున ర్యాలీతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం యువకులు. మహిళలు. బిజీ సంఘం నాయకులు. వివిధ కుల సంఘాలు పాల్గొన్నాయి.

# రాజంపేట డివిజన్లో ప్రశాంతంగా రెండో రోజు నామినేషన్లు -డి ఎస్ పి వెంకటరామయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 22:**

రాజంపేట డివిజన్లోని నందలూరు మినహా ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండో రోజు ఎంపీటీసీ నామినేషన్లు ప్రశాంతంగా జరిగాయని రాజంపేట డిఎస్ పి వెంకటరామయ్య తెలిపారు. గురువారం ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను డిఎస్పి పరిశీలించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఒంటిమిట్టలో రాజంపేట టౌన్ సిఐ హేమ సుందర్ రావు ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును



ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద పాత 144 సెక్షన్ ప్రకారం నలుగురు మించి గుమ్మి కూడదని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన పటిష్టమైన పందోబస్తును ఏర్పాటు చేశామన్నారు ప్రజాస్వామ్య పద్ధంగా స్వేచ్ఛగా ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ వేసుకోవచ్చు అన్నారు. ఎవరైనా ఎంపీటీసీ అభ్యర్థులను బెదిరించిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నందలూరులో ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు ఘర్షణకు పాల్పడ్డారని అది కూడా నామినేషన్ కేంద్రం కు దూరంగా ఘర్షణకు పాల్పడ్డారన్నారు నందలూరు మినహా రాజంపేట డివిజన్లో ప్రశాంతంగా రెండో రోజు నామినేషన్ల పర్వం పూర్తయింది అన్నారు

# ప్రమాద బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22**

కల్వకుర్తి: నియోజకవర్గంలోని వేపూర్ గ్రామానికి చెందిన శంకర్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా కల్వకుర్తి పట్టణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం వేపూర్ గ్రామానికి చెందిన కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు.
హైదరాబాద్ లోని జీవన్ హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న శంకర్‌ను, ఆయన కుమార్తె భూమికను, కుమారుడిని పరామర్శించారు. ప్రమాదం కారణంగా శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి రూ.8,000 ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లు గోవర్ధన్ సేట్, అనిల్ కుమార్(హైజాక్ ),అదేవిధంగా గోపి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 22;**

మాచర్ల పట్టణంలో గురువారం టీడీపీ నాయకులు భీమవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటి కి వెళ్లి తమ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై కేసు నమోదు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, అక్టోబర్ 22;**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తోపాటు ఆయన అనుచరులపై మాచర్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. మాచర్ల పట్టణంలో 144 సెక్షన్ మరియు పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన మద్దతుదారులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన (రాస్తారోకో) నిర్వహించారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఈ నిరసన చేపట్టడం వల్ల ప్రజలకు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా, విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల పనితీరుకు అడ్డుతగిలారనే ఆరోపణల నేపథ్యంలో మాచర్ల పట్టణ పోలీసులు పిన్నెల్లి మరియు ఆయన అనుచరులు 30 మందిపైన మరో కొంతమందిపై కేసులు నమోదు చేసి, తదుపరి విచారణను ప్రారంభించారు.

# మొగల్తూరు ఎంపీటీసీ 5వ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా చిట్టిబాబు నామినేషన్

**మొగల్తూరు అక్టోబర్ 22 జనసముద్రం ప్రతినిధి**



మొగల్తూరు ఎంపీటీసీ 5వ స్థానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముదునూరి ప్రసాద్ రాజు బలపరిచిన అభ్యర్థిగా వి చిట్టిబాబు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో మండలంలో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాలను అధికారికంగా నమోదు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో మొగల్తూరు మండలం నుంచి అత్యధికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నమోదు కావడం విశేషం

# కైకలూరు నియోజకవర్గం లో జడ్పిటిసి నామినేషన్ల సందడి

●కూటమి నేతలతో కలిసి ఏలూరుకు భారీ ర్యాలీగా తరలి వెళ్లిన ఎమ్మెల్యే కామినేని

**జన సముద్రం న్యూస్ కైకలూరు నియోజకవర్గం ప్రతినిధి : పండు బాబు**

**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 22:**



కైకలూరు నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్ల నేపథ్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగారు ఈ క్రమంలో కైకలూరు నియోజకవర్గం



లోని నాలుగు మండలాల జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమానికి హాజరయ్యేందుకు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కూటమి నేతలతో కలిసి ఏలూరుకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.. కైకలూరు సి.ఎన్.ఆర్. గార్డెన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ నామినేషన్ ర్యాలీలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ , మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్ ప్రజాప్రతినిధులు, ఎన్నికల నిర్వహణ సమన్వయ కర్తలు మొదలగు నేతలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు మరణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి-- షేక్ షావలి డిమాండ్

**-సలీం మృతిపై విచారణ జరిపించి, కుటుంబానికి నష్టపరిహారం అందించాలని డిమాండ్**

(



**జనసముద్రం జవహర్ నగర్ అక్టోబర్ -22)**

జవహర్ నగర్ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, విషవాయువుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వరుస మరణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, జేఏసీ కన్వీనర్లు మహ్మద్ జావేద్, శారద డిమాండ్ చేశారు. గబ్బిలాలపేటకు చెందిన మహ్మద్ సలీం (40) అక్టోబర్ 20న ఊపిరి ఆడక మృతి చెందడంపై వారు సంతాపం వ్యక్తం చేశారు.
సలీం మృతికి గల కారణాలను నిర్ధారించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించి, గాలి, నీరు, భూమి నాణ్యతపై విచారణ చేపట్టాలని కోరారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, రాంకీ డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించి, జవహర్ నగర్‌కు చెత్త తరలింపును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# కుక్కునూరు జడ్పీటీసీగా బొంతు కోమలాదేవి నామినేషన్

**కుక్కునూరు, అక్టోబర్ 22, 2026. జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

ఏలూరు జిల్లా కుక్కునూరు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బీజేపీ, జనసేన పార్టీల మద్దతుతో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న బొంతు కోమలాదేవి ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.
కూటమి ఐక్యతే బలం.. అభివృద్ధే లక్ష్యం
తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు సాగుతోంది. ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రజల విశ్వాసాన్ని పొందే దిశగా కృషి చేస్తోంది.
కుక్కునూరు మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బొంతు కోమలాదేవి ఎన్నికల బరిలో నిలిచారు. కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తామనే ధీమాను పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి.
కుక్కునూరు మండల అభివృద్ధికి కూటమి అభ్యర్థి బొంతు కోమలాదేవికి ప్రజల మద్దతు కోరుతూ పార్టీ శ్రేణులు ఎన్నికల కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి.

# వైకాపా ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు

**జన సముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 22/ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. ఎంపీటీసీ- 1స్థానానికి ఉక్కుర్తి వెంకటరావు, చిలుకూరి చంద్రశేఖరరావు ఎంపీటీసీ- 2 స్థానానికి పొంగులేటి రమేష్, పొంగులేటి రాణి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ద్వారకాతిరుమల మండల వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో మండల రిటర్నింగ్ అధికారి నిర్మల జ్యోతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా గ్రామ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర వెంకట శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పొనమాల ఉమామహేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణబ్రహ్మ దహనంపై తెలంగాణ అంబేద్కర్ సంఘం ఖండన

**ఎల్కతుర్తి అక్టోబర్ 22 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణబ్రహ్మను దహనం చేయడాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నరసయ్య, జిల్లా అధ్యక్షుడు గొర్రె థామస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణబ్రహ్మను దహనం చేయడం సరికాదని



అన్నారు. రావణుడు లంకాధిపతిగా, పరాక్రమశాలిగా, శివభక్తుడిగా, మహా మేధావిగా ప్రసిద్ధి చెందాడని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని దహనం చేయడం అభ్యంతరకరమని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు, రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో జరిగిన ఈ ఘటనపై ఆలోచించాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాతను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కట్కూరి రాజేందర్, సాతూరి ప్రసాద్, బౌద్ధిస్ట్ కామెర లక్ష్మణ్, మండల అధ్యక్షుడు బొంకూరి రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల చందర్, జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల సుమన్, అంబాల ఆర్య రాజు, జిల్లా నాయకులు అంబాల ఆనంద్, బొల్లారం శ్రీనివాస్, ఆరేపల్లి రాజయ్య, చిలుముల ప్రమోద్, మహిళా నాయకురాలు సాతూరి కోమలతో పాటు బహుజన నాయకులు, అంబేద్కర్ వాదులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండుగ సాయన్నకు ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

**పండుగ సాయన్న 174 జయంతి వేడుకలు**

**పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకం: రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

**ప్రజా పోరాట యోధుల చరిత్రకు గుర్తింపు ఇవ్వడం అభినందనీయం: మహిళా అధ్యక్షులు సుజాత**





తెలంగాణ ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన చరిత్రకు దక్కిన గొప్ప గౌరవమని ప్రజా పోరాట యోధుల జీవితాలను గుర్తించి, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించడంలో చొరవ అభినందనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లో దౌల్తాబాద్ ఎస్-ఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించిన 174 వ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు రాజేందర్ ముదిరాజ్ అంబటి అర్జున్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు. మాట్లాడుతూ... తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజల హృదయాల్లో నిలిచిన పండుగ సాయన్నకు అధికారికంగా గుర్తింపు కల్పించిన నీలం మధు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పండుగ సాయన్న వంటి ప్రజా పోరాట యోధుల చరిత్రను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, వారి జీవిత విశేషాలను యువతకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. సమాజంలో అన్యాయాలను ఎదిరించి, పేదల పక్షాన నిలిచిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించవచ్చన్నారు.

తెలంగాణ చరిత్రలో పండుగ సాయన్న ప్రజల కోసం పోరాడిన వీరుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని వివరించారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో పేదలు, బలహీన వర్గాలు ఎదుర్కొన్న దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ప్రజల్లో ప్రాచుర్యంలో ఉన్న కథనాల ప్రకారం, సంపన్నుల నుంచి సంపదను తీసుకుని పేదలకు పంచేవాడిగా సాయన్న పేరు గావించారని అందుకే ఆయనను ప్రజలు ప్రేమతో తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుచుకుంటారన్నారు.

పండుగ సాయన్న జీవితం సామాజిక న్యాయం, సమానత్వం, పేదల పట్ల బాధ్యత వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నించడం, బలహీనులకు అండగా నిలవడం, ప్రజల హక్కుల కోసం పోరాడడం వంటి అంశాలు సాయన్న చరిత్రలో కనిపిస్తాయని పేర్కొన్నారు. నేటి తరానికి ఆయన జీవిత విశేషాలను తెలియజేయడం ద్వారా సామాజిక బాధ్యత, సేవాభావం వంటి స్ఫూర్తిదాయకమైన విలువలను అందించవచ్చన్నారు.పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ఈ దిశగా ఒక మంచి అడుగుగా అభివర్ణించారు.

ప్రజల కోసం పోరాడిన వీరుల జీవితాలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని, పండుగ సాయన్న స్ఫూర్తి యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మెదక్ మహిళ అధ్యక్షురాలు సుజాత నియోజకవర్గ నాయకులు వివిధ మండలాల సీనియర్ నాయకులు, గ్రామాల కర్రే కృష్ణ ముదిరాజు, సత్యం ముదిరాజ్ తలారి యాదగిరి ముదిరాజ్ కోలాన్ రవి ముదిరాజ్ కోలాలక్ష్మణ్ ముదిరాజ్ సోమక్కపేట్ లక్ష్మణ్, కొన్యాల సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని బూత్ స్థాయి నుంచి పకడ్బందీగా చేపట్టాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గురువారం శంషాబాద్‌లోని మల్లిక కన్వెన్షన్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి హైదరాబాద్,రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, గ్రామ కమిటీలు, బూత్ స్థాయి నాయకులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు కోసం అభ్యర్థి పంపించే లింక్‌ను వాట్సాప్‌లో ఓపెన్ చేసి, అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరికీ ఈ సమాచారాన్ని చేరవేసి, నమోదు ప్రక్రియలో వారికి సహకరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ప్రతి బూత్‌కు స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని, నాయకులు,కార్యకర్తలు బాధ్యతాయుతంగా పనిచేయాలని,పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి నుంచి సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే డా.టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నేనే పోలీస్ నా ఇష్టం వచ్చినట్లు చేస్తా...?

**ఫ్రెండ్లీ పోలీస్ ఎటు పోయింది...?**

**పోలీస్ వ్యవస్థకు భయపడుతున్న స్థానిక ప్రజలు..!**

**కాల కృత్యాలకు కూడా చెకింగ్ చేస్తున్న పోలీస్...!**

**100 మీటర్లకు కూడా హెల్మెట్ తప్పదా...?**

**ఉన్నతాధికారుల సమక్షంలో నేనా హోంగార్డుల సొంత నిర్ణయమా...!**

**నేను పోలీస్ ఆఫీసర్ నువ్వేం చేయలేవు అంటూ బెదిరింపులు**



ఇటీవలే సాధారణ మానవుడు మోటార్ సైకిల్ తో అడుగు దూరం బయటకు వేయాలన్న భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి మండలంలో అనేకంగానే ఏర్పడుతున్నాయి,

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ విషయంలో కానీ, హెల్మెట్ , సీట్ బెల్టు, పత్రాలు తనిఖీలు అసలు ఏ అధికారి పరిశీలన చేస్తున్నారన్న సందేహాలు కూడా సందిగ్ధంలోనే ఉండిపోయాయి,

ఇదంతా ఓ పరిపూర్ణంగా మారితే తనిఖీ చేస్తున్న అధికారుల వ్యవహార తీరు హద్దులు దాటుతుంది,

ఇటీవల సెంట్ మేరీ స్కూల్ వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీస్ శాఖ,

ఓ పాత్రికేయుడు వాహనాన్ని ఆపారు, పత్రాలు తనిఖీ చేశారు హెల్మెంట్ లేదని ఫోటోలు తీశారు,

అదంతా వ్యవహారశీలిగా మారితే ఉన్నత స్థాయి అధికారులు లేకుండా ఇదేమిటని ప్రశ్నించిన పత్రిక ఆశ్చర్యమే మిగిలింది, పాత్రికేయుడు వెంటనే చిత్రీకరించనున్న సమయంలో అక్కడి నుంచి పోలీసు అధికారులు ఊడాయించారు,

ఇంతవరకు తనిఖీ చేస్తున్న అధికారులు ఎందుకు పారిపోయారు అని స్థానిక ప్రజలు సైతం ఆశ్చర్యం లో ఉండిపోయారు,

అర్థం కాని పరిస్థితులు సందిగ్ధంగా మారితే, ఉన్నత స్థాయి పై అధికారులు పరిశోధన లేకపోవడంతోనే ఇష్టాను రీతిలో వ్యవహరిస్తున్న తీరు మండలంలో ప్రత్యక్షంగా స్పష్టం అవుతుంది,

ఏది ఏమైనాప్పటికీ పాత్రికేయుడైన తెలియక పాత్రికేయుడి వాహనాన్ని ప్రశ్నించిన సమయంలోనే పారిపోయిన సమయం పై అర్థం కాని ప్రశ్నలు అనేకంగానే వెలువెత్తుతున్నాయి,

ఎప్పటిలాగానే పరిశోధన చేయాల్సిన పోలీసు అధికారులు మౌనం పై అనేక ప్రశ్నలు కూడా పరిపూర్ణమవుతున్నాయి,

ఇదంతా నెలవారీ కేసులో నమోదు కోసమా, లేకుంటే ఏదైనా ప్రలోభం కోసమా, అనే అనుమానాలు కూడా అనేకంగానే మండలంలో స్పష్టమవుతున్నాయి ,

వ్యవహారశీలి రూపుదారుచుకుంటే ఎప్పటిలాగే పరిశోధన చేసే నిజాయితీకి మారుపేరైన పోలీసు అధికారులు నిజమైన దొంగలను, అక్రమార్కులను, దొడ్డిదరణ వ్యవహరించే వ్యాపారస్తులను అడ్డుకోనటంలో ఎందుకు నిర్లక్ష్యత వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆశ్చర్యభావం వ్యక్తం చేస్తున్నారు,

ఇదంతా సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలోనే జరుగుతుందా లేకుంటే ఎవరి ప్రలోభాన్ని వారు చూపిస్తున్నారా అనే అనుమానాలు కూడా అనేక కోణంలో మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు

## కారంపూడి 4 ఎంపీటీసీ అభ్యర్థి గా బాణావత్ బాలు నాయక్ నామినేషన్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 22;**
మాచర్ల నియోజకవర్గం కారంపూడి 4 ఎంపీటీసీ అభ్యర్థి గా బాణావత్ వాంగ్యా నాయక్ కుమారుడు బాణావత్ బాలు నాయక్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయన తన నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు.

## లోకుమూడి- చావలపాడు ఎంపీటీసీ అభ్యర్థి బోడవుల లక్ష్మి ఇంటింటి ప్రచారం

**కూటమి అభ్యర్థి బోడవుల లక్ష్మిని గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి**

**జన సముద్రం న్యూస్ కైకలూరు నియోజకవర్గం ప్రతినిధి: పండు బాబు**





ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ – శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు) సారథ్యంలో తెలుగుదేశం పార్టీ లోకుమూడి. చావులపాడు. ఎంపీటీసీ అభ్యర్థిగా బోడవుల లక్ష్మి ఇంటింటికి ప్రచారం తమ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి బోడవువ లక్ష్మి ని గెలిపించవలసిందిగా కోరుతున్నారు కార్యక్రమంలో ఎక్స్ చైర్మన్. తలారి వెంకటస్వామి లోకముడి టిడిపి అధ్యక్షులు చీలి వెంకటరత్నం. చావులపాడు టిడిపి అధ్యక్షులు. గూడపాటి లక్ష్మణరావు. రాష్ట్ర యాదవ కార్యదర్శి తలారి రాజేష్. 15వ బూత్ కన్వీనర్. గడిదేసి విజయ్ కుమార్. వార్డ్ నెంబర్. నాయుడు. తలారి రమేష్.. మరియు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ డెడ్ తో యువకుడు మృతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 22;**

బ్రెయిన్ డెడ్ తో యువకుడు మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండలంలోని శివలింగాపురం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. శివలింగాపురం గ్రామానికి చెందిన లింగా ప్రసాదరావు కుమారుడు లింగా రామారావు ఆస్ట్రేలియా లో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆయన బ్రెయిన్ కి సంబంధించిన సమస్య తో బాధ పడుతున్నారు. సమస్య తీవ్రత పెరగటంతో మూడు రోజుల క్రితం బ్రెయిన్ డెడ్ అయి చనిపోవడం జరిగింది. డెడ్ బాడీ స్వస్థలమైన శివలింగాపురం తీసుకొచ్చి గురువారం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మరణంతో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కూటమి ఎంపీపీ, ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు

**ఎంపీపీ అభ్యర్థిగా ఏపూరి పావని**

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 22/ద్వారకా తిరుమల**





గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో ద్వారకాతిరుమల మండల కూటమి ఎంపీపీ అభ్యర్థిగా, గుండుగొలనుకుంట ఎంపీటీసీ అభ్యర్థిగా ఏపూరి పావని గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

ద్వారకాతిరుమల మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండల రిటర్నింగ్ అధికారి నిర్మలా జ్యోతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీ స్థానాలకు ఆయా గ్రామాల అభ్యర్థులు నామినేషన్లు వేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, ద్వారకాతిరుమల సొసైటీ ఛైర్మన్ పోలన శ్రీనివాసరావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, గుండుగొలనుకుంట సొసైటీ ఛైర్మన్ అద్దంకి శేఖర్, తిరుమలపాలెం సొసైటీ ఛైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గురజాల చంద్రరావు, ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పాతూరి సహృదయ, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏదో ఒక విషయంలో ట్రోల్ చేస్తూనే ఉన్నారు: రష్మిక



ఇండస్ట్రీకి వచ్చిన నాటి నుంచి ఏదో ఒక విషయంలో తనను ట్రోల్ చేస్తూనే ఉన్నారని నటి రష్మిక తెలిపారు. హిందీ సినిమాల్లో దక్షిణాది యాసతో మాట్లాడుతున్నారంటూ తనపై వస్తోన్న ట్రోలింగ్‌పై ఆమె తాజాగా స్పందించారు. తన సహజమైన యాసను తప్పుగా చూడటంలో అర్థం లేదన్నారు. విజయ్ దేవరకొండతో కలిసి 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో పాల్గొన్న ఆమె.. సినిమాల్లో నటన, భాష, డైలాగులు చెప్పే విధానం.. ఇలా తన కెరీర్ ప్రారంభం నుంచి ఏదో ఒక విషయంలో విమర్శలు ఎదుర్కొంటూనే ఉన్నానని చెప్పారు. అయితే, వాటి కారణంగా తనకు తాను హద్దులు విధించుకోవాలని ఎప్పుడూ అనుకోలేదన్నారు."నేను దక్షిణాది యాస పలుకుతున్నట్లు కొందరు అంటున్నారు. నేను అక్కడి నుంచే వచ్చాను. కాబట్టి నాకు ఆ యాస ఉంటుంది. అలా కాకుండా మరోలా ఉండాలని అనుకోవడం సమంజసం కాదు. నేను సినీ పరిశ్రమలోకి వచ్చినప్పటి నుంచి ఇలాంటి విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొంటూనే ఉన్నాను. నా నటన, భాష, యాస.. ఇలా దేనినీ వదలడం లేదు. కానీ, నేను మాత్రం వీటి కారణంగా నా అవకాశాలకు అడ్డుకట్ట వేసుకోవాలనుకోలేదు. ఒక్క భాషకే పరిమితం కావాలని అనుకోలేదు" అని రష్మిక వివరించారు.వేర్వేరు భాషల్లో సినిమాలు చేస్తున్నప్పుడు డబ్బింగ్ విషయంలోనూ తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని రష్మిక తెలిపారు. తన పాత్రకు మరో డబ్బింగ్ ఆర్టిస్టు గొంతు బాగుంటుందని దర్శకులు భావిస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పినట్లు వెల్లడించారు. అయితే, ఇప్పటివరకు తన దర్శకులంతా తనతోనే డబ్బింగ్ చెప్పించేందుకు ఆసక్తి చూపారని పేర్కొన్నారు. "వాళ్లు నాతోనే డబ్బింగ్ చెప్పించాలనుకున్నారు. ఇది నాకు గొప్పగా అనిపించింది. ఎందుకంటే, ఇన్ని భాషల్లో డబ్బింగ్ చెప్పడం చాలా కష్టమైన పని. దానిని నేను చేయగలిగితే అంతకంటే సంతోషం మరొకటి ఉండదు" అని రష్మిక తెలిపారు.



# దసరాపై వ్యాఖ్యలు.. రణ్‌బీర్ కపూర్ క్షమాపణలు

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ దసరా వేడుకల్లో చేసిన వ్యాఖ్యలపై వివాదం నెలకొంది. చెడుపై మంచి విజయం సాధిస్తుందనే సందేశాన్ని చెప్పే క్రమంలో ఆయన నోరు జారడంతో సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా దీనిపై స్పందించిన రణ్‌బీర్.. క్షమాపణలు తెలిపారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకోవద్దని, అనుకోకుండా జరిగిన పొరపాటు మాత్రమేనని వివరణ ఇచ్చారు.'రామాయణ' సినిమా ప్రచారంలో భాగంగా అక్టోబర్ 20న కోల్‌కతాలో నిర్వహించిన దసరా వేడుకల్లో రణ్‌బీర్ కపూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దసరా పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ.. చెడుపై మంచి సాధించే విజయాన్ని ప్రస్తావించారు. అయితే, తన ప్రసంగంలో ఆయన పొరపాటున మంచి, నిజాయతీ అంతమవుతాయని అర్థం వచ్చేలా మాట్లాడారు. తాజాగా దీనిపై ఆయన వివరణ ఇస్తూ.. "ఉద్దేశపూర్వకంగా నేను అలా మాట్లాడలేదు. అది ఓ పొరపాటు. నేను చెప్పాలనుకున్నది వేరు. 'చెడు ఎంత శక్తిమంతమైనదైనా చివరకు మంచే విజయం సాధిస్తుంది' అని చెప్పాలనుకున్నాను" అని తెలిపారు.

# మనిషే దేవుడిలా....?



తన ప్రయోగం విజయవంతమైతే మనిషే దేవుడిలా తయారవుతాడంటూ ల్యాబ్‌లోనే గడిపాడు ఆ శాస్త్రవేత్త. ఇంతకీ అతను తలపెట్టిన ఆ ప్రయోగం వెనక లక్ష్యం ఏమిటి? అది ఫలించిందా లేదా? తెలియాలంటే 'కిల్లర్' చూడాల్సిందే! జ్యోతి పూర్వజ్, పూర్వజ్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమిది. మనీశ్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్‌రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి కీలక పాత్రలు పోషించారు. పూర్వజ్ దర్శకత్వం వహిస్తూ, ఎ.పద్మనాభరెడ్డితో కలిసి నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. దర్శకుడు హరీశ్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ట్రైలర్ విడుదల అనంతరం ఆయన మాట్లాడుతూ "న్యూరో లింక్ నేపథ్యంలో సాగే కథ ఇది. ఈమధ్య ఎలాన్ మస్క్ న్యూరో లింక్‌పై పరిశోధనలు చేయిస్తున్నారు. ఆ అంశానికీ, ఈ కథలో సూపర్ ఉమెన్‌తో ముడిపెడుతూ సినిమాని తీయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దర్శకుడు పడిన కష్టం తెరపై స్పష్టంగా కనిపిస్తోంది. ఎంతో నాణ్యంగా సినిమాని తీశారు. అనుకున్న బడ్జెట్‌లో ఇలాంటి సినిమాని తీయడం గొప్ప విషయం. బృందం అంతటికీ గొప్ప ఫలితం చేకూరాలని కోరుకుంటున్నా" అన్నారు. "మూడు పార్శ్వాలున్న కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించా. జ్యోతి పూర్వజ్ చేసిన పాత్ర ప్రత్యేకమైన అనుభూతికి గురిచేస్తుంది. ఆ నేపథ్యంలో వచ్చే మలుపుని ఎవ్వరూ ఊహించలేరు. విరామం తర్వాత ఐదు నిమిషాల్లోపు ఆ మలుపుని సరిగ్గా ఊహిస్తే రూ.కోటి బహుమతి అందిస్తాం. అందుకోసం మేం ఓ వాట్సప్ నెంబర్‌ని ఇస్తాం. కచ్చితంగా ఇదొక కొత్త ప్రయత్నం. ప్రేక్షకులకు థ్రిల్‌ని పంచుతుంది" అన్నారు దర్శకుడు, నిర్మాత పూర్వజ్. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

# రెండు మహాశక్తులు ఢీ



ఒంటరిగా నిద్రపోవడానికి కూడా భయపడే ఓ పోలీసు అధికారిణి... చిన్న పిల్లలు, అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లినప్పుడు దైవశక్తి అండతో అమ్మవారిగా ఎలాంటి అవతారమెత్తింది? దుష్టశక్తులతో ఆమె చేసిన పోరాటమేంటో తెలియాలంటే 'మహాశక్తి' చిత్రం చూడాల్సిందే. అగ్ర కథానాయిక నయనతార ముఖ్యపాత్ర పోషిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా నవంబరు 6న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. డివోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నారు. ఈషారీ కే గణేశ్ నిర్మాత. తాజాగా చిత్రబృందం 'వరల్డ్ ఆఫ్ మహాశక్తి' పేరిట చిత్ర నేపథ్యాన్ని తెలియజేస్తూ సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియోను విడుదల చేసింది. 'ఇంకొక మూడు రోజుల్లో రెండు మహా శక్తులు ఢీ కొనబోతున్నాయి' అంటూ వివిధ శక్తుల పరిచయంతో ప్రారంభమైన ఈ వీడియో ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో రెజీనా చెప్పిన 'ఆటని ఆరంభించినచోటే ముగించేద్దాం' అనే డైలాగు, నయనతార పోరాట సన్నివేశాలతో ఆకట్టుకుంది. హీరోయిన్ రెజీనా, ఊర్వశి, యోగిబాబు తదితరులు ఇందులో కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# పంచప్రాణాలు అన్నయ్యే



శర్వానంద్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. 1960ల ప్రారంభంలో మహారాష్ట్ర - ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రంలోని 'అన్నయ్య పానంలో పూసిన పువ్వులు ఐదుగురు శెల్లెల్లంట...' అంటూ సాగే గీతాన్ని ఇటీవలే విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరకల్పనలోని ఈ గీతానికి ప్రముఖ రచయిత చంద్రబోస్ సాహిత్యం అందించగా, శ్రీకృష్ణ ఆలపించారు. అన్న, ఆయనకు పంచ ప్రాణాలైన ఐదుగురు చెల్లెళ్ల మధ్య అనురాగం, అనుబంధాల నేపథ్యంలో సాగే గీతమిది. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్.

# ఏళ్లు గడిచినా.. అలాంటి పాత్రలో మళ్లీ నటించాలని ఉంది!

ఇటీవలే విడుదలై, విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శితమవుతున్న 'జైలర్ 2' చిత్రంలో కాంత పాత్రలో తెరపై మెరిసి కుర్రకారుని అలరించారు నటి విద్యాబాలన్. తదుపరిగా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో కీలకమైన విజయంగా నిలిచిన 'ది డర్టీ పిక్చర్'(2011) గురించి మాట్లాడారు. ఆ సినిమా వచ్చి 15 ఏళ్లు గడిచినా అలాంటి పాత్రను మళ్లీ పోషించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. "ఏక్తా కపూర్ 'ది డర్టీ పిక్చర్' సీక్వెల్‌ని ప్రకటించడం గురించి విన్నాను. ఒకవేళ దీంట్లో భాగమయ్యేందుకు ఆమె నన్ను సంప్రదిస్తే చాలా సంతోషిస్తా. కానీ మొదటి చిత్రంతోనే సిల్క్ స్మిత కథ పూర్తి అయిపోయింది. బహుశా ఇది అలాంటి మరో కథను తెరపైకి తీసుకువచ్చే సన్నాహాలై ఉండొచ్చు. ఇది విభిన్నమైన కథకు ఆస్కారం కల్పించే ప్రాజెక్ట్. ఏం జరుగుతుందో చూడాలి. ఆ సినిమాలో నేను నటించిన తర్వాత అలాంటి పాత్రని పోషించాలనే తపన ఇన్నేళ్లైనా ఇంకా అలానే ఉంది. పాత్ర ఏదైనా సరే నేను అత్యాశ కలిగిన నటిని. ఈ విషయాన్ని ఇది వరకే ఎన్నో సార్లు చెప్పాను. ఒక ప్రాజెక్ట్ నాకు స్ఫూర్తినిస్తే రెండో ఆలోచన లేకుండా ఆ పాత్రలో పూర్తిగా జీవించేస్తా"అని చెప్పారు.



# అతీంద్రియ రహస్యాల ఆది రుద్ర



ఆది సాయికుమార్ కథానాయకుడిగా... నవరసన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రానికి 'ఆది రుద్ర' అనే పేరుని ఖరారు చేశారు. జనవరిలో పట్టాలెక్కనున్న ఈ సినిమాని త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై జి.రుద్రప్ప నిర్మిస్తున్నారు. దసరా సందర్భంగా ఈ సినిమా పేరుని ప్రకటిస్తూ, ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. దైవిక, ఆధ్యాత్మిక అంశాలు, అతీంద్రియ రహస్యాలతో ముడిపడిన ఈ కథ 1960 నుంచి 1990ల మధ్యకాలంలో జరుగుతుందని సినీ వర్గాలు తెలిపాయి. "ఉత్కంఠ రేకెత్తించే సన్నివేశాలు, మనసుల్ని హత్తుకునే భావోద్వేగాలు, కట్టిపడేసే విజువల్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు మరపురాని అనుభవాన్నిస్తుంది. ఆది సాయికుమార్ గాఢమైన పాత్రలో కనిపించనున్నారు. పాన్ ఇండియా హంగులతో తెలుగుతోపాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"ని దర్శకనిర్మాతలు తెలిపారు. త్వరలోనే ఇతర నటీనటులు, సాంకేతిక బృందం వివరాల్ని ప్రకటిస్తామన్నారు. ఈ చిత్రానికి సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్.

# మనుబోలు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం. మహిళ మృతి



**నెల్లూరు, అక్టోబర్ 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

చెన్నైకోల్‌కతా జాతీయ రహదారి (ఎన్‌హెచ్16)పై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గూడూరు నుంచి నెల్లూరు వెళ్లే మార్గంలో మనుబోలు పోలీస్‌స్టేషన్ దాటిన తర్వాత పామాయిల్ పాత కార్యాలయం సమీపంలోష్ట రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.

పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. చెన్నై నుంచి గుంటూరు వెళ్తున్న కారు టైరు పంక్చర్ కావడంతో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కారు నడుపుతున్నది మృతురాలి అల్లుడిగా తెలిసింది. కారు లారీని బలంగా ఢీకొనడంతో అత్త కూర్చున్న వైపు తీవ్రంగా దెబ్బతిని ఆమె ప్రాణాలు కోల్పోయింది.

మృతురాలిని ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన ఖంభం జయలక్ష్మి (50), భర్త రామయ్యగా గుర్తించారు. ఆమె గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం.

ప్రమాద సమాచారం అందుకున్న హైవే మొబైల్ ట్రాఫిక్ సిబ్బంది ఎస్ఐ నాగేశ్వరరావు, మురళి ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

# మేయర్ అభ్యర్థి జయశ్రీకి మహిళా లోకం మద్దతు

## బీరువా గుర్తుకే మా ఓటు జోరుగా ప్రచారం చేస్తున్న మహిళలు.



**నెల్లూరు, అక్టోబర్ 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు మేయర్ పీఠం కోసం బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి ఎన్. జయశ్రీకి మహిళా ఓటర్ల నుంచి భారీ మద్దతు లభిస్తోంది. నగరంలోని బీబీ నగర్, లిటిల్ హాట్ గెస్ట్ ఇన్ నందు నెల్లూరు రూరల్, సిటీ కమిటీ వీర మహిళా నేతల అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యావంతురాలు, తోటి మహిళ అయిన మేయర్ అభ్యర్థి ఎన్. జయశ్రీని మహిళా నేతలు ఘనంగా సత్కరించారు. అనంతరం నెల్లూరు నగరంలోని మహిళా ఓట్లన్నింటినీ 'బీరువా' గుర్తుకే వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆడవారి కష్టాలు ఆడవారికే తెలుస్తాయి. మనలో ఒకరైన జయశ్రీని గెలిపించుకుంటేనే నెల్లూరులో అమ్మ పాలన వస్తుంద అని మహిళా నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు, జిల్లా కమిటీ ఇన్చార్జి అధ్యక్షులు వెండిపల్లి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు బి మహేష్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షురాలు ఆర్ విజయలక్ష్మి, నెల్లూరు రూరల్ అధ్యక్షురాలు ఏ. అమ్ములు, నెల్లూరు నగర అధ్యక్షురాలు శైలు, బీబీజాన్, పద్మా రెడ్డి, అమ్ములు, మహిళా కమిటీ కోశాధికారి శిరీష, నాగేశ్వరమ్మ, షేక్ కౌసర్, మండల కమిటీ అధ్యక్షురాలు కె శశికళ, ఎస్.కే ఫర్ మీ, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీలో రమాదేవి ప్రచార జోరు



**- డివిజన్లలో రోడ్‌షోలతో సందడి.**
**- ఇంటింటి ప్రచారంతో కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం**

**నెల్లూరు:అక్టోబర్ 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు సిటీలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి నిర్వహించిన ప్రచారం రాజకీయ సందడిని నెలకొల్పింది. డివిజన్లలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలవడం, అభివృద్ధి పనుల



వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ మద్దతు కోరడంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. రమాదేవి పర్యటనతో 54, 55వ డివిజన్లలో ప్రచారానికి మరింత ఊపు వచ్చింది.

రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రమాదేవి ముందుకు సాగారు. అనంతరం 54, 55వ డివిజన్లలో రోడ్‌షో నిర్వహించి, కార్పొరేటర్ అభ్యర్థులు అన్నంగి సమత, గండవరం విశాలక్ష్మితో పాటు మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.రమాదేవికి స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి మంత్రి కుటుంబంపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

**అభివృద్ధే అజెండాగా ప్రజల్లోకి,**

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు చేయూతనివ్వాలని, నగర ప్రగతిని కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలని రమాదేవి కోరారు. అభివృద్ధి పనుల వివరాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ ఓటర్లతో నేరుగా మమేకమయ్యే ప్రయత్నం చేశారు.

రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం నిర్వహించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అభ్యర్థులతో కలిసి డివిజన్లలో పర్యటిస్తూ ఓటర్లను కలవడం ద్వారా ప్రచార కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

దీంతో నెల్లూరు సిటీలోని ఆయా డివిజన్లలో కూటమి ప్రచారం మరింత జోరందుకుంది.

# నాలుగో ఎంపీటీసీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కుక్కల సత్యనారాయణ నామినేషన్

**- బీసీలకు అన్యాయం జరుగుతోందంటూ అసంతృప్తి**
**- స్వతంత్రంగా బరిలోకి!**
**- బీసీ వర్గాల ప్రాధాన్యతను గుర్తించాలని డిమాండ్**

**మొగల్తూరు అక్టోబర్ 22**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు మండలంలో స్థానిక ఎన్నికల వేళ రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నాలుగో ఎంపీటీసీ స్థానం నుంచి కుక్కల సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాల్సిన చోట ఓసీ కేటగిరీకి చెందిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్లపై ప్రశ్నలు**



రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్నప్పటికీ, మొగల్తూరు కుక్కలవారి తోటలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనికుక్కలసత్యనారాయణ వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని, స్థానికంగా బీసీ సామాజిక వర్గాల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**స్వతంత్ర పోటీతో రాజకీయ చర్చ**

స్థానిక ఎన్నికల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, అభ్యర్థుల ఎంపిక అంశాలు చర్చనీయాంశంగా మారుతున్న నేపథ్యంలో కుక్కల సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీ వర్గాల అసంతృప్తిని తన నామినేషన్ ద్వారా వెలుగులోకి తీసుకొస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

స్థానికంగా బీసీలకు రాజకీయ అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించే విషయంలో పార్టీల వైఖరి ఎలా ఉండబోతోందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రానున్న ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కుక్కల సత్యనారాయణకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన లభిస్తుందో వేచి చూడాలి.

# నిరాడంబరతకు, నిజాయితీకి ప్రతిరూపం ఎస్.ఆర్. శంకరన్

**- పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ ఐఏఎస్ అధికారి**
**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**

**నెల్లూరు, అక్టోబర్ 22: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు.

అక్టోబర్ 22 ఆయన జయంతి సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ.. జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరాడంబరత, నిజాయితీ, నిబద్ధతలకు ప్రతిరూపంగా నిలిచిన శంకరన్ అధికారమంటే హోదా, ఆర్భాటం కాదని, ప్రజలకు సేవ చేయడమే నిజమైన బాధ్యత అని నిరూపించారన్నారు.

**సామాన్య కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన శంకరన్**

ఎస్.ఆర్. శంకరన్ 1934 అక్టోబర్ 22న తమిళనాడులోని తంజావూరు జిల్లాలో జన్మించారు. ఆయన తండ్రి రైల్వే గార్డుగా పనిచేశారు. మద్రాస్ విశ్వవిద్యాలయంలో బీకాం పూర్తి చేసిన శంకరన్, మదురైలో మూడేళ్లపాటు అధ్యాపకుడిగా పనిచేశారు. 1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ క్యాడర్‌కు ఎంపికయ్యారు. 1992 వరకు వివిధ హోదాల్లో ఐఏఎస్ అధికారిగా సేవలందించారు. జిల్లా కలెక్టర్ నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ, వివిధ శాఖల కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి, త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు పలు బాధ్యతలు నిర్వహించారు. అవివాహితుడిగా జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు.

**నిరాడంబర జీవనశైలి.. మానవత్వానికి నిదర్శనం**



ఉన్నత పదవుల్లో పనిచేసినప్పటికీ శంకరన్ సాధారణ జీవనశైలిని అనుసరించేవారని, సామాన్యుల పట్ల ఎంతో గౌరవంతో వ్యవహరించేవారని కలెక్టర్ తెలిపారు. ఒకసారి అగర్తలా విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అధికారిక వాహనం కోసం ఎదురుచూడకుండా సర్క్యూట్ హౌస్‌కు వెళ్లేందుకు సాధారణ రిక్షాను ఆశ్రయించారు. తన కోసం రిక్షా నడిపేందుకు అంగీకరించిన వ్యక్తి ఇతర ప్రయాణికులను కోల్పోయినందున, తాను ప్రయాణించకపోయినా ముందుగా ఒప్పుకున్న చార్జీని చెల్లించేందుకు సిద్ధపడటం ఆయన మానవత్వానికి, ఇతరుల శ్రమ పట్ల గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు.

అసాధారణమైన కార్యదక్షత, నమ్మకశ్యం కానంత నిరాడంబర జీవనశైలి. అణగారిన వర్గాల అభ్యున్నతి పట్ల అపారమైన అంకితభావం శంకరన్ ప్రత్యేకతలు. ఈ లక్షణాల ద్వారా ఆయన తన కంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారన్నారు.

తెలుగునాట పేదల దృష్టిలో, వారి హృదయాల్లో ఆయనచిరస్మరణీయమైన స్థానాన్ని పొందారన్నారు. 1992లో పదవీ విరమణ చేసిన అనంతరం కూడా ఆయన ప్రజాసేవను కొనసాగించారు.

తన పెన్షన్‌లో కొంత భాగాన్ని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి అందిస్తూ, పేదల హక్కుల పరిరక్షణకు కృషి చేశారు. సామాజిక సమస్యలకు శాంతియుత పరిష్కారాలను కనుగొనేందుకు పౌరుల భాగస్వామ్యంతో మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేపట్టారు.

**నెల్లూరు కలెక్టరేట్‌లో శంకరన్ హాల్**

ఎస్.ఆర్. శంకరన్ ప్రజాసేవలను స్మరించుకుంటూ నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఒక హాల్‌కు 'శంకరన్ హాల్'గా నామకరణం చేశారు. వివిధ అధికారిక సమావేశాలు జరిగే ఈ హాల్ ద్వారా ఆయన సేవలను ప్రతిరోజూ స్మరించుకునే అవకాశం కలుగుతోంది. నిరాడంబరత, నిజాయితీ, పేదల పట్ల అంకితభావం వంటి ఆయన ఆదర్శాలు ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పేర్కొన్నారు.

అసాధారణ కార్యదక్షత, నమ్మశక్యం కాని నిరాడంబర జీవనశైలి, అణగారిన వర్గాల అభ్యున్నతి పట్ల అపారమైన అంకితభావం శంకరన్ ప్రత్యేకతలని తెలిపారు. తన సేవలతో ఆయన ప్రజల హృదయాల్లో విశిష్ట స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

2010 అక్టోబర్ 7న ఆయన కన్నుమూసినప్పటికీ, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు, ఆదర్శప్రాయమైన జీవనశైలి నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలనే సందేశాన్ని శంకరన్ జీవితం అందిస్తోందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అంబేద్కర్ రాజ్యాంగం లో అల్లర్లులు సృష్టించవద్దు.
## ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కుమార్.



**నెల్లూరు, అక్టోబర్ 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కోట మండలం స్థానిక సంస్థల ఎన్నికలను సమగ్ర మం లో అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం కూటమి ప్రభుత్వం ఎన్నికలనునిర్వహిస్తున్నాదనిఎమ్మెల్యే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పా శిం.సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఆయన గురువారం నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం లోని కోట పట్టణం నందు ప్రెస్ మీట్ ని ర్వహించిన పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియుటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఎన్నికలను నిర్వహిస్తుందని.

గతవైసీపీ ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఇదే తేడా అన్నారు.

అన్ని పార్టీల వారికి తెలుపుతున్నాం.ఈ మేయర్.మున్సిపాలిటీ. జడ్పీటీసీ.ఎంపీటీసీ. పంచాయతి ఎన్నికల ఇరు పార్టీ లువారు సజావుగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చునని. మీరు రెచ్చ గొట్టే విధంగా నామినేషన్లు దాఖలుచేయొద్దని, ఎటువంటిఅల్లర్లుసృష్టించకుండానామినేషన్లువేసుకో వచ్చునని ఇరు పార్టీ ల వారికి హిత బోధ చేశారు.ప్రజా స్వామ్యంలో ఎవరైనా పోటీ చేయొచ్చని దానికి ఈ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

గత ప్రభుత్వంలా మేము ప్రవర్తించడం లేదని మీరుదానినిగమనించాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు. మండలఅధ్యక్షులు పి. భాస్కర్ రెడ్డి. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు. జలీల్ ఆహ్మద్. సర్వో త్త మ్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి 1 ఎంపీటీసీ గా తండా మస్తాన్ జానీ S/o మాబు వలి నామినేషన్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, అక్టోబర్ 22;**

కారంపూడి మండలం ఎంపీటీసీ 1 గా కారంపూడి పట్టణ వాసులు తండా మస్తాన్ జానీ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

**ఈ సందర్భంగా ఆయన నామినేషన్ వేశారు.**

ఆయన వెంట పంగులూరు అంజయ్య, కటికల బాలకృష్ణ పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

# మాచర్ల పట్టణంలో 1,2,3,4,5వ వార్డు లలో జరిగిన ఇంటింటి ప్రచారం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, అక్టోబర్ 22;**

మాచర్ల మున్సిపాలిటీ ఛైర్మన్ అభ్యర్థి యెనుముల కేశవ రెడ్డి సతీమణి యెనుముల సుష్మా రెడ్డి ఎన్నికల ప్రచారం కొరకు 1,2,3,4 & 5వ వార్డులలో ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో యెనుముల కేశవరెడ్డి తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, టిడిపి నాయకులు, టిడిపి మహిళలు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీ అమూల్యమైన ఓటు ను సైకిల్ గుర్తుపై వేసి ఆశీర్వదించండని కోరారు.



# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 3 లక్షల విరాళం



**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 22 /ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి గురువారం జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు విష్ణు భట్ల అనసూయ కుటుంబ సభ్యులు రూ.3,00,000 విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఈవో వి. త్రినాధరావు దాతలను ప్రత్యేకంగా అభినందించి, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# రాజంపేట డివిజన్లో ప్రశాంతంగా రెండో రోజు నామినేషన్లు
## -డి ఎస్ పి వెంకటరామయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 22:**

రాజంపేట డివిజన్లోని నందలూరు మినహా ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండో రోజు ఎంపీటీసీ నామినేషన్లు ప్రశాంతంగా జరిగాయని రాజంపేట డిఎస్ పి వెంకటరామయ్య తెలిపారు. గురువారం ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను డిఎస్పి పరిశీలించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఒంటిమిట్టలో రాజంపేట టౌన్ సిఐ హేమ సుందర్ రావు ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద పాత 144 సెక్షన్ ప్రకారం నలుగురు మించి గుమ్మి కూడదని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన పటిష్టమైన పందోబస్తును ఏర్పాటు చేశామన్నారు ప్రజాస్వామ్య పద్ధంగా స్వేచ్ఛగా ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ వేసుకోవచ్చు అన్నారు. ఎవరైనా ఎంపీటీసీ అభ్యర్థులను బెదిరించిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నందలూరులో ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు ఘర్షణకు పాల్పడ్డారని అది కూడా నామినేషన్ కేంద్రం కు దూరంగా ఘర్షణకు పాల్పడ్డారన్నారు నందలూరు మినహా రాజంపేట డివిజన్లో ప్రశాంతంగా రెండో రోజు నామినేషన్ల పర్వం పూర్తయింది అన్నారు

# మొగల్తూరు జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా లోకం నాగలక్ష్మి నాని నామినేషన్

- ప్రజాసేవే లక్ష్యంగా జెడ్పీటీసీ బరిలోకి
- గత అనుభవంతో ప్రజల ముందుకు!
- సర్పంచ్‌గా సేవలందించిన అనుభవం
- మండల అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు

**మొగల్తూరు అక్టోబర్ 22**

**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**





మండల రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ మొగల్తూరు మండలం జెడ్పీటీసీ స్థానం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన కూటమి అభ్యర్థిగా లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) జెడ్పీటీసీ రేసులో నిలవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించిన అనుభవాన్ని పునాదిగా చేసుకుని, మండల స్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

**గ్రామస్థాయి నుంచి మండల స్థాయి రాజకీయాల వైపు**

మొగల్తూరు మండలంలోని సేరేపాలెం కొత్తపాలెం గ్రామానికి చెందిన లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) గతంలో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో గ్రామ ప్రజలతో మమేకమవుతూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజాసేవలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. గ్రామస్థాయిలో ప్రజలతో ఏర్పడిన పరిచయాలు, స్థానిక పరిస్థితులపై ఉన్న అవగాహన తన రాజకీయ ప్రస్థానానికి బలంగా నిలుస్తాయని భావిస్తున్నారు.

**సర్పంచ్‌గా పనిచేసిన అనుభవంతో**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాలు, అభివృద్ధి పనుల ప్రాధాన్యతపై ఆయనకు అవగాహనఉందని మద్దతుదారులు చెబుతున్నారు. ఈ అనుభవాన్ని మండలవ్యాప్తంగా ప్రజలకు ఉపయోగపడేలా విస్తరించాలనే ఆలోచనతో జెడ్పీటీసీ బరిలోకి దిగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ప్రజాసేవ చేయాలనే తపన**

**పట్టుదలతో ముందడుగు!**

పదవులు కేవలం హోదా కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశాలుగా ఉండాలనే ఆలోచనతో లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) ముందుకు సాగుతున్నట్లు ఆయన వర్గీయులు వివరిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనుల సాధనకు కృషి చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నట్లు చెబుతున్నారు.

మొగల్తూరు మండలంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి స్థానిక సంస్థల ప్రతినిధుల పాత్ర కీలకంగా ఉంటుంది. జెడ్పీటీసీగా అవకాశం లభిస్తే మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చొరవ తీసుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలనే ఆశయం ఆయనకు ఉందని మద్దతుదారులు పేర్కొంటున్నారు.

**మండలవ్యాప్తంగా పరిచయాలు.. ప్రజాదరణపై ఆశలు!**

సేరేపాలెం కొత్తపాలెం గ్రామానికి చెందిన నాయకుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన నానికి మొగల్తూరు మండలంలోని పలు ప్రాంతాల్లో పరిచయాలు, మద్దతు ఉన్నాయని ఆయన వర్గీయులు విశ్వసిస్తున్నారు.

**గ్రామస్థాయిలో గతంలో అందించిన సేవలు**

ప్రజలతో ఉన్న సంబంధాలు ఎన్నికల సమయంలో తనకుఅనుకూలంగా మారుతాయని ఆశిస్తున్నారు. అయితే జెడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థి వ్యక్తిగత పరిచయాలతో పాటు పార్టీ బలం, కూటమి శ్రేణుల సమన్వయం, స్థానిక సమస్యలపై అభ్యర్థి వైఖరి, ఓటర్ల విశ్వాసం కూడా కీలకంగా నిలవనున్నాయి. మండలంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగడం అభ్యర్థికి ముఖ్యమైన అంశంగా మారనుంది.

**కూటమి బలంతో ఎన్నికల బరిలోకి**

తెలుగుదేశం పార్టీ బలపరిచిన కూటమి అభ్యర్థిగా బరిలో నిలుస్తుండటంతో నాని అభ్యర్థిత్వానికి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. కూటమి నాయకులు, కార్యకర్తల సహకారం, గ్రామస్థాయి శ్రేణుల సమన్వయం ఎన్నికల ప్రచారంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. స్థానికంగా కూటమికి ఉన్న మద్దతును ఓట్ల రూపంలోకి మార్చుకోవడం అభ్యర్థి ముందున్న ప్రధాన సవాలుగా చెప్పవచ్చు.

**గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు**

ప్రజలతో సంబంధాలను బలోపేతం చేసుకుంటూ, ప్రతి గ్రామంలోని సమస్యలను తెలుసుకుని ప్రజల ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో చేపట్టాలనుకునే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ద్వారా ఓటర్ల విశ్వాసాన్ని పొందేందుకు ప్రయత్నించాల్సి ఉంటుంది.

**అభివృద్ధి అజెండాతో ప్రజల ముందుకు వెళ్లే అవకాశం**

మొగల్తూరు మండల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం వంటి అంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను వినే నాయకుడిగా, గ్రామాల అభివృద్ధికి చొరవ చూపే ప్రతినిధిగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో నాని ముందుకు సాగుతున్నట్లు ఆయన మద్దతుదారులు చెబుతున్నారు.

**గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం**

ఆయనకు ఎంతవరకు ఉపయోగపడుతుంది? కూటమి శ్రేణులు ఏ స్థాయిలో అండగా నిలుస్తాయి? మండలంలోని వివిధ గ్రామాల ప్రజల ఆదరణను ఆయన ఏ మేరకు పొందగలుగుతారు? అన్న అంశాలు రానున్న రాజకీయ పరిణామాల్లో ఆసక్తికరంగా మారనున్నాయి.

**ప్రజాసేవకు మరో అవకాశం కోరుతున్న నాని**

మొత్తంగా, సేరేపాలెం కొత్తపాలెం గ్రామంలో సర్పంచ్‌గా సేవలందించిన అనుభవంతో మొగల్తూరు మండల జెడ్పీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) ముందుకు రావడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఘనంగా నామినేషన్ ప్రక్రియ**

నామినేషన్ వేసేందుకు ర్యాలీగా తరలి వెళ్తున్న లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) అనుచరులు మొగల్తూరు నుంచి సేరెపాలెం మీదుగా భీమవరం కలెక్టరేట్కు తమ అనుచరులతో భారీ బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోకం నాగలక్ష్మి వెంకటేశ్వర్రావు మొగల్తూరు మండలం నుంచి తమ జడ్పిటిసి నామినేషన్ పత్రాన్ని జాయింట్ కలెక్టర్కు సమర్పించారు. అనంతరం లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న ప్రజా సమస్యలను జిల్లా స్థాయి నుంచి అధికారిక నిధులు తీసుకొచ్చి కూటమి ప్రభుత్వం అండదండలతో మొగల్తూరు మండలంలోని సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

## నిమ్మనపల్లి వైసిపి ఎంపీటీసీ అభ్యర్థిగా దావూద్ ఖాన్




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, (నిమ్మనపల్లి)అక్టోబర్ 22:-**

ఎంపీటీసీ జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నడంతో నిమ్మనపల్లె మండల కేంద్రం వైయస్సార్సీపీ అభ్యర్థిగా దావూద్ ఖాన్ నామినేషన్ దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లాలో అక్కడక్కడ నామినేషన్ ప్రక్రియలో అలజడును జరుగుతున్నప్పటికీ నిమ్మనపల్లి మండలంలో ప్రశాంత వాతావరణంలో నామినేషన్ దాఖలు అయ్యాయని అభ్యర్థి హర్షం వ్యక్తం చేశారు మరియు మండల హెడ్ క్వార్టర్ లో నన్ను గెలిపిస్తే స్థానిక ప్రజలకు అభివృద్ధి పదంలో నడిపిస్తానని నన్ను ఆశీర్వదించాలని కోరుచున్నాడు.

## పుల్లల చెరువు మండలంలో 22 నామినేషన్లు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22,పుల్లల చెరువు.**

మండలశీలో ఎంపిటిసి నామినేషన్ల సందర్భంగా రెండవరోజైన గురువారం 22 నామినేషన్లు దాఖలాయినట్లు రిటర్నింగ్ అధికారి ఈ. వెంకటరమణ తెలిపారు.వైఎస్సార్ సీపీ తరఫున 3 నామినేషన్లు, టిడిపి తరఫున 19 నామినేషన్లు దాఖలయ్యాయని ఆయన అన్నారు. వై ఎస్సార్ తరఫున గంగవరం 1,పుల్లల చెరువు 2 నామినేషన్లు వేయగా, టీడీపీ తరపున గంగవరం 1,పుల్లల చెరువు1 ను.. 1,aitivaram1...2,ఐటివరం 2 కు 2,శతకోడు 2,నాయుడుపాలెం,,1,కొమరోలు 2,మర్రివేముల 2,, మల్లపాలెం 2,మానేపల్లి 3,ముటుకుల 1 నామినేషన్ దాఖాలైనట్లు ఆర్ ఓ వెంకటరమణ విలేకరులకు తెలిపారు.పుల్లల చెరువు మండలంలో 22 నామినేషన్లు

## నరమాలపాడు ఎంపీటీసీ అభ్యర్థి గా గుర్రపుశాల శ్రీనివాసరావు నామినేషన్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, అక్టోబర్ 22:**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం ఎంపీటీసీ అభ్యర్థి గా గుర్రపుశాల పెద్ద సైదులు కుమారుడు గుర్రపుశాల శ్రీనివాసరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.



**అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న గుర్రపుశాల శ్రీనివాసరావు**

## లక్కిరెడ్డిపల్లి మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలకు 12 నామినేషన్లు





**లక్కిరెడ్డి పల్లి జనసముద్రశీ న్యూస్ అక్టోబర్ 22**

లక్కిరెడ్డి పల్లి మండలంలో 11 ఎంపీటీ స్థానాలకు గాను 12 నామినేషన్లు గురువారం దాఖలయ్యాయి మద్దిరేవుల, పందెలపల్లి , కస్తూరి రాజు గారి పల్లి , దీన్నే పాడు , కుర్ణోతల లక్కిరెడ్డిపల్లె 1ఒక్కొక్కటి చొప్పున దాఖలయ్యాయి. లక్కిరెడ్డిపల్లి (2) బి ఎర్రగుడి , అనంతపురం వెయ్యలేదు మొత్తం 12 (టిడిపి) అభ్యర్థులే నామినేషన్ వేశారు. వైసిపి నాయకులు ఒక్క నామినేషన్ కూడా వెయ్యలేదు . రెండో రోజు 11 కు 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ కృష్ణంరాజు నాయక్, ఎస్ఐ గోల్కొండ శోభ ,గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలు. సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు 100 మీటర్ల దూరంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు పూర్తిస్థాయిలో ఇప్పటివరకు రెండు రోజులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

## పేటసన్నెగండ్ల 1 ఎంపీటీసీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన దరివేముల అనూష



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 22;**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని పేటసన్నెగండ్ల 1 ఎంపీటీసీ అభ్యర్థి గా దరివేముల జీవా భార్య దరివేముల అనూష గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు.

## కుక్కునూరు మండలం లో ఎం. పి. టీ. సి భరి లో బి. జె. పి.

### మాధవరం ఎం. పి.టి. సి. స్థానానికి బి. జె. పి. నామినేషన్.

**కుక్కునూరు, ది. 22 అక్టోబర్ 2026, జనసముద్రం ప్రతినిధి.**

కుక్కునూరు మండలం లో కూటమి లో భాగం ఐనా బి. జె. పి పార్టీ కి చెందిన, బంజరగూడెం గ్రామానికి చెందిన వెలకం బాలకృష్ణ, మాధవరం ప్రదేశిక నియోజకవర్గం స్థానానికి పార్టీ తరపున పోటి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిగా కరుటూరి సత్య శ్రావణి నామినేషన్



**జనసముద్ర న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 22/ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండల కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిగా కరుటూరి సత్య శ్రావణి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం స్థానిక ఎంఎస్సార్వీ కన్వెన్షన్ సెంటర్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు.గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశీస్సులతో మొగతడకల ఓం ప్రకాష్ సతీమణి కరుటూరి సత్య శ్రావణి కూటమి తరఫున బరిలోకి దిగారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో రెండో రోజు ఎంపీటీసీకి 13 నామినేషన్ దాఖలు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 22:**

ఒంటిమిట్ట మండలం లోని ఎంపీటీసీ /జడ్పీటీసీ -2026 ఎన్నికలకు గాను నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా రెండవరోజు గురువారం13 నామినేషన్ పత్రాలని దాఖలు చేసారు . అందులో తెలుగు దేశం పార్టీ కి సంబంధించిన వారు 12 నామినేషన్లు దాఖలు చేయగా ఒక స్వతంత్ర అభ్యర్థి తమ నామినేషన్ పత్రాన్ని సమర్పించారు .

పెన్నపేరూరు కి 2 నామినేషన్లు- రాజేశ్వరి, భాగ్యమ్మ

గంగపేరూరు కి 2 నామినేషన్లు- కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, నంద్యాల వెంకటేష్

ఒంటిమిట్ట కి 0 నామినేషన్లు

రాచగుడిపల్లి 3 నామినేషన్లు- మీనిగా వెంకటరమణ, కడప బుజ్జయ్య, సుంకేసుల చౌడయ్య

నర్వకాటిపల్లి 1 నామినేషన్ - ఒంటిమిట్ట నరసింహులు

కొత్త మాధవరం 2 నామినేషన్లు - ఆలూరు వెంకటసుబ్బయ్య, బోగా గీతాదేవి

సాలాబాద్ 2 నామినేషన్లు - ఆవారు వసంత, వెంకటసుబ్బమ్మ

మంటపంపల్లి 1 నామినేషన్ - షేక్ జబీనా

గురువారం 13 నామినేషన్లు దాఖలు చేయగా మొత్తంగా ఇప్పటి వరుకు 14 నామినేషన్లు దాఖలు అయ్యాయి

## మదనపల్లె లో అకారణంగా నామినేషన్ తిరస్కరణపై పునఃపరిశీలన చేయాలి.

### జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మకు వై సీపీ ఇన్ ఛార్జ్ నిస్సార్ అహ్మద్ వినతి.

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 22:-**

మదనపల్లె పురపాలక సంఘ ఎన్నికల్లో 28వ వార్డు నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆవుల విశ్వనాథ్ నామినేషన్‌ను, తన బార్బర్ షాపునకు ట్రేడ్ లైసెన్స్ లేదనే కారణంతో తిరస్కరించడంపై పునఃపరిశీలన చేయాలని కోరారు. ఈ మేరకు మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్. నిసార్ అహ్మద్, పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డితో కలిసి గురువారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆవుల విశ్వనాథ్ మాట్లాడుతూ, తాను నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసినప్పటికీ ట్రేడ్ లైసెన్స్ లేదనే కారణంతో అధికారులు తిరస్కరించారని తెలిపారు.



నామినేషన్ తిరస్కరణకు సంబంధించిన నిర్దిష్ట చట్టపరమైన నిబంధనను, లిఖితపూర్వక ఉత్తర్వులను కోరినా అందించలేదని పేర్కొన్నారు. వర్తించే మున్సిపల్ చట్టాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, సంబంధిత ఉత్తర్వుల ఆధారంగా తన నామినేషన్ తిరస్కరణను సమగ్రంగా పరిశీలించాలని ఆయన కోరారు. 28వ వార్డు ఏకగ్రీవం కావడంతో ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, తిరస్కరణకు గల కారణాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. నో డ్యూ సర్టిఫికెట్లు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లపై ఎన్నికల కమిషన్ తాజా గా ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం నాకు అధికారులు చెపుతున్న కారణాలు సహేతుకంగా లేవని అందుకు తగిన ఆధారాలను ఉన్నతాధికారులకు సమర్పించామని తెలిపారు.

నామినేషన్ తిరస్కరణలో నిబంధనల ఉల్లంఘన లేదా విధానపరమైన లోపాలు ఉన్నట్లు తేలితే, చట్టం అనుమతించే పరిధిలో తగిన చర్యలు తీసుకుని ఆవుల విశ్వనాథ్ కు న్యాయం చేయాలని ఎస్. నిసార్ అహ్మద్, వి.ఎస్. రెడ్డి జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నూర్ మొహియుద్దీన్ ఖాన్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.